# సహకార విద్యుత్ సరఫరా సంఘం, లిమిటెడ్ ,సిరిసిల్ల

(రి.నెం.748/టి.డి)

సిరిసిల్ల-505 301(రాజన్న సిరిసిల్ల జిల్లా)

దరఖాస్తుదారుని సంఖ్య: 19 / 11-10-2024

దరఖాస్తుదారుని పేరు మరియు వివరాలు : శ్రీ B. శ్రీనివాస్ గారు , సిద్దులవాడ, రాజన్న సిరిసిల్ల.

విషయము : డిస్ట్రిబ్యూషన్ మరియు రిటైల్ సప్లై చేస్తున్న కంపెనీల టారీఫ్ ప్రతిపాదన, ఇతర విషయాలపైన అభ్యంతరములు మరియు సలహా గురించి.

సందర్భము : 1.గౌర వనీయ తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ వారి తేదీ 20-09-2024 బహిరంగ ప్రకటన సందర్భంగా

**సమస్య - సలహా**

| క్ర.సం | విషయము | వివరణ |
|---|---|---|
| 1 | సెస్సులో మేనేజింగ్ డైరెక్టరు సహకార డిపార్టుమెంటు నుంచి వచ్చియున్నాడు. కానీ అది అనగా సెస్స్ సంస్థ టెక్నికల్ పై వాల ధారపడి యున్నది. ఏ డిపార్టుమెంటు వాడు అయితే డిపార్టుమెంటు వారికి పూర్తి అవగాహన వుంటది. కావున వెంటనే NPDCL / SPDCL నుండి తీసుకుంటే అతనికి టెక్నికల్ గురించి అవగాహన వుంటది కాలెట్టి బాగుంటది. వెంటనే చర్య తీసుకోగలరు. | సెస్ పరిపాలన సంచలకులుగా పనిచేయుటకు సెస్ ఉద్యోగ సర్వీస్ నియమ నిబంధనల ప్రకారం సహకార శాఖ జాయింట్ రిజిస్ట్రార్ కానీ డిస్కమ్ యొక్క సూపరింటెండింగ్ ఇంజనీర్ లేద చీఫ్ ఇంజనీర్ గారు అర్హులు.ప్రస్తుతం సహకారశాఖ జాయింట్ రిజిస్ట్రార్ గారు పరిపాలన సంచలకులుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. |
| 2 | CESS వారు గృహ విద్యుత్ వినియోగదారులకు ప్రతి నెల జారీ చేయుడున్నటువంటి బిల్లులలో ఎవరేజ్ అనే పదము పెట్టి వినియోగదారులను ఆర్ధిక ఇబ్బందులకు గురి చేయుచున్నరు 24 లేక 25 రోజులకు తీసిన రీడింగు 31 రోజులకు అని బిల్లులు ఎక్కువ చేయుచున్నారు. ఈ విషయముపై CGRF నిజామాబాదు నందు కేసు కూడా వేయగా వారు అన్ని విషయములను పరిశీలించి ఎవరేజ్ అనే పదము తీసివేయాలని తీర్పును వెలువరించినారు. కావున ఇదివరకు ఎక్కువ వేసి వసూలు చేసిన కొన్ని లక్షల రూపాయలు వెంటనే వారి వారి విద్యుత్ వినియోగ దారులకు వాపసు ఇవ్వ వలసినదిగా కోరనైనది. ఇందుగురించి ఎవరేజ్ అనే పదము ఏ రూలు ప్రకారము వున్నది అని CESS Office వారికి RTI Act ప్రకారముగా అడుగుతే పొంతన లేని సమాధానము ఇచ్చినారు, అయినా ఈ బిల్లులలో ఎవరేజ్ అనే పదము తీసివేయాలని సలహా | సెస్ పరధిలో గృహ విద్యుత్ వినియోగదారులకు March-2024 నుండి జారీ చెయ్యబడుతున్న విద్యుత్ బిల్లులకు తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన G.O.Ms.No.7, తేదీ:26-02-2024 లోని para-3 లో నిర్దేశించిన విధం గా 200 యూనిట్స్ నిర్దేశిత నెలలో మించకుండినచో జీరో బిల్ గృహజ్యోతి పథకం కింద జారీ చెయ్యబడుతున్నది.అయితే రాష్ట్రం లోని రెండు విద్యుత్ సంస్థలలో అనుసరిస్తున్న నెలసరి బిల్లింగ్ ( ఏకరూప) విధానాన్ని సెస్ లో అమలు చేస్తూన్నము. ఫిర్యాదు దారుడు కోరిన విధం గా 24 లేదా 25 రోజులకు తియ్యబడిన రీడింగ్ ను 31 రోజులకు వినియోగించినట్లు చూపడం లేదు. |

| | | |
|---|---|---|
| 3 | CESS లో అప్పటి అసిస్టెంటు హెల్పర్లలో ఒకరైన లింగము అనే అతని ITI సర్టిఫికేటు దొంగ సర్టిఫికేటు అని అతనిపై చర్య తీసుకున్నారు. బాగనే యున్నది. కానీ అతనితో పాటు ఇంక వున్న వారి పై ఏమి చర్య తీసుకున్నారో తెలుపగలరు. ఈ విషయము ప్రజలకు తెలుప వలసినదిగా కోరుచున్నాము | సెస్ సంస్థ లో G. లింగం, అసిస్టెంట్ హెల్పర్ ITI సర్టిఫికట్ ఫేక్ అని తెలినది, ఇంకనూ ఏ ఉద్యోగిదైన దొంగ సర్టిఫికేట్ అని తెలినచో వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. |
| 4 | సెస్సులో కారుణ్య నియామకాలు అమలు చేయుచున్నారు సంతోషించ తగిన విషయము, కానీ కారుణ్య నియామకాలపై ఉద్యోగము పొందిన వారిలో అటు తండ్రి ఇటు కొడుకులు పనిచేయుచున్నారు. ఇది ఏవిధంగా సమంజసము. దీనిపై ఎన్నో అనుమానాలకు తావు ఇస్తుయున్నది. అందుకు బహిరంగముగా విచారణ జరిపి స్వేత పత్రము విడుదల చేయవలసినదిగా మనవి | కారుణ్య నియామకం అనేది ఒక కుటుంబం లో పనిచేస్తున్న ఉద్యోగి చనిపోతే వారి వారసుల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చే విధానం. కాబట్టి కారుణ్య నియామకం లో తండ్రి కొడుకు ఒకేసారి ఉద్యోగం చెయ్యడం అసంభవం. |
| 5 | రామ్ రెడ్డి అనే వ్యక్తి వేములవాడ అతను నలుబది వేల జీతము తో పనిచేయుచున్నట్లు తెలుస్తుయున్నది. అతను అదువరకే సెస్స్ ఉద్యోగిగా రిటైరు అయిన వ్యక్తి అతను ఏ ఉద్యోగ నియమ నిబంధనల ప్రకారము చేయుదున్నాడు. ఆఫీసులో ఇంతమంది వున్నారు ఎవరికి లేని ఉద్యోగ అర్హతలు అతనికి వున్నవా తెలియాలి. ఇతను వది పదిహేను సంవత్సరముల నుండి చేయుచున్నాడు అంటే ఎంత పెద్ద మొత్తము ప్రజా ధనాన్ని సెస్సు కోల్పోతుంది. అంటే ఇది పాలక వర్గానికి సంబంధము ఉన్నదని పౌరులందరికి అర్ధమౌతుంది. ఈ విషయము ప్రజలకు తెలియవలసి యున్నది తెలుపగలరు. లేనిచో పలు అనుమానాలు కలుగుతవి. | M. రాంరెడ్డి అనే రిటైర్ ,Line Inspector గారి సేవలను తాత్కాలికంగా ప్రభుత్వం నుండి సెస్ కు సంబందించి రావాల్సిన నిధులను మరియు హైదరబాద్ సచివాలయం లో సంస్థకు సంబందించిన కార్యకలాపాలను పూర్తి చేయుటకు లైసన్ ఆఫీసర్ గా ఉపయోగించుకోవడం జరుగుతుంది. |
| 6 | సెస్ AO Post ను కూడా Co-operative department వారే వుండురు. ఇన్ని రోజులు ఖాలీ వుంచకూడదు. తొందరగా భర్తీ చేయవలసినదిగా కోరనైనది | సహకార శాఖ అధికారి అక్కౌంట్స్ ఆఫీసర్ గా పనిచేస్తున్నారు. |
| 7 | సెస్స్ వారలు నాణ్యత లేని మీటర్లు తేవడము వలన అధిక బిల్లులు వచ్చి వినియోగ దారులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇందు గురించి నా సలహా ఏమిటంటే NPDCL / SPDCL వారు వాడినటువంటి IS Standard మీటర్లనే ఇచ్చట కూడా ఉపయోగించాలని నా సలహా. | NPDCL/SPDCL వారు వినియోగించే విద్యుత్ మీటర్లనే సెస్ పరిదిలోని వినియోగదారులకు కూడా బిగించడం జరుగుతుంది. |
| 8 | పైన చెప్పినటువంటి అవకతవకలు నిర్మూలించాలంటే తక్షణమే ఈ సెస్సును NPDCL / SPDCL లో విలీనము చేయవలసిన అవసరము యున్నది. | సెస్ సంస్థ 1969 లో స్థాపించబడిన భారత దేశం లో మొట్ట మొదటి గ్రామీణ విద్యుత్ సరఫరా సంస్థ గత 54 సంవ త్సరాలుగా సెస్ తన వినియోగదారులకు ఉత్తమ సేవలను అందిస్తుంది. |

ఎన్. [signature] 19/10/24
పరిపాలనా సంచాలకులు
సెస్ లి॥ సిరిసిల్ల